Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, ఆగస్టు 25, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఢిల్లీలో భారీగా డ్రగ్స్ సీజ్.. 82 కోట్ల కొకైన్ స్వాధీనం




ఢిల్లీ: ఢిల్లీ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్‌ను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. దోహా నుంచి ఢిల్లీ చేరుకున్న కిలాడీ లేడీ వద్ద కొకైన్‌ను గుర్తించారు. ఈ క్రమంలో ఆమె వద్ద నుంచి రూ.82 కోట్లు విలువ చేసే 5.5 కిలోల కొకైన్‌ను సీజ్ చేశారు. వివరాల ప్రకారం.. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ దొరకడం తీవ్ర కలకలం రేపింది. దోహా నుంచి ఢిల్లీ చేరుకున్న కిలాడీ లేడీ గోల్డ్ కలర్ చాక్లెట్స్‌లో కొకైన్‌ను నింపి తరలించే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో కస్టమ్స్ అధికారులు.. ఆమె వద్ద నుంచి కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష

ధరలు పెంచే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, యూరియా పక్కదారి పట్టకుండా చూడాలని సూచన
- క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం
- ప్రైవేటుకు కోటా తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా పెంచాలని నిర్ణయం



రాష్ట్రంలో ఎరువుల ధరలను కృత్రిమంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఆదివారం నాడు రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు వ్యవసాయ, విజిలెన్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా

మిగతా 2లో

## నేనంటే సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం

2లో

- సీపీఐ నేత సురవరం భౌతిక కాయానికి సీఎం చంద్రబాబు నివాళి
- హైదరాబాద్ మఖ్దూం భవన్‌లో పార్థివ దేహానికి పుష్పాంజలి
- సురవరంతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం
- ప్రజాహితం కోసం ఎన్నో పోరాటాలు కలిసి చేశామన్న చంద్రబాబు
- ఆయన మరణం తెలుగు వారికి తీరని లోటని వ్యాఖ్య
- సురవరం పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారని వెల్లడి

# సురవరం పేరును శాశ్వతం చేస్తాం

- మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- జీవితాంతం సిద్ధాంతానికి కట్టుబడిన నేత సురవరం: సీఎం



హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందని, అందులో భాగంగానే దివంగత కమ్యూనిస్టు అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ఉద్యాన వర్సిటీకి, జైపాల్‌రెడ్డి పేరును పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పెట్టామని, అలాగే సురవరం విషయంలో కూడా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. శనివారం రాత్రి మరణించిన సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి భౌతికకాయానికి ఆదివారం మఖ్దూమ్ భవన్‌లో సీఎం నివాళులర్పించారు. అనంతరం సీపీఐ నేతలు నారాయణ, చాడ వెంకట్‌రెడ్డి, కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి

2లో



## అందరూ చట్టపరిధిలో పని చేయాల్సిందే

- సినీ నిర్మాతలు, దర్శకులతో సీఎం రేవంత్‌రెడ్డి
- అంతర్జాతీయ స్థాయికి వెళ్లిన తెలుగు సినిమా
- ఇలాంటి పరిస్థితుల్లో వివాదాలు ఉండకూడదు
- త్వరలో సినీ కార్మికులను పిలిచి మాట్లాడతా
- స్కిల్ యూనివర్సిటీలో సినీ పరిశ్రమకు అవసరమైన ఏర్పాట్లు చేస్తాం: సీఎం



## పోలవరం ముంచింది జగన్... పూర్తి చేస్తోంది చంద్రబాబు

- పోలవరంపై చంద్రబాబుకు సవాల్ విసిరిన అంబటి రాంబాబు
- దీటుగా బదులిచ్చిన మంత్రి అనగాని సత్యప్రసాద్
- జగన్ ప్రభుత్వ హయాంలోనే పోలవరం ప్రాజెక్టు విధ్వంసానికి గురైందని ఆరోపణ
- రివర్స్ టెండరింగ్ పేరుతో డయాఫ్రం వాల్‌ను ధ్వంసం చేశారని తీవ్ర విమర్శ
- కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు వేగవంతం చేశామని వెల్లడి
- 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి చూపిస్తామని ధీమా

2లో

# ముక్కలు చేసి మూసీలో పడేసి.. భర్త కిరాతకం





- ఐదు నెలల గర్భవతిపై అనుమానంతో భర్త కిరాతకం
- మొండెం ఇంట్లో దాచి మిగిలిన భాగాలు మూసీలో పడేసిన వైనం
- ఆపై భార్య కనిపించట్లేదంటూ పోలీసు కేసు పెట్టేందుకు ప్రయత్నం
- 'మీర్‌పేట్'ఉదంతాన్ని మరువక ముందే బోడుప్పల్‌లో అదే తరహా ఘటన

మేడిపల్లి: భాగ్యనగరంలో మరోసారి 'మీర్‌పేట్'తరహా కిరాతకం వెలుగుచూసింది. గతేడాది కులాంతర ప్రేమ వివాహం చేసుకున్న ఓ యువకుడు భార్యపై అనుమానంతో ఘాతుకానికి పాల్పడ్డాడు. ఐదు నెలల గర్భిణి అనే కనికరం కూడా లేకుండా భార్యను పక్కా పథకం ప్రకారం హతమార్చి ఆపై మృతదేహాన్ని హాక్సా బ్లేడ్‌తో ముక్కలు చేసి పలు భాగాలను మూసీలో పడేశాడు. అనంతరం ఏమీ ఎరుగనట్లు భార్య కనిపించట్లేదంటూ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించి పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు.

2లో



## అర్థవంతమైన చర్చలు లేకుంటే... సభలు జీవచ్ఛవాలే!: అమిత్ షా

- స్పీకర్ల సదస్సులో అమిత్ షా
- సభాపతి స్థానం ఔన్నత్యం పెంచాలని పిలుపు

2లో



## మీ అభిప్రాయం ఏంటి?

- ఏజీతో సమావేశమైన మంత్రులు భట్టి, ఉత్తమ్, శ్రీధర్‌బాబు
- స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కోటాపై కసరత్తు షురూ
- నేడు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ఢిల్లీలోని న్యాయ కోవిదుల అభిప్రాయ సేకరణ



# బై ఎలక్షన్లతో కాంగ్రెస్‌కు బైబై

- పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్లీ గెలవాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?
- 20 నెలల్లోనే ప్రభుత్వం రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేసింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు

మియాపూర్: రాష్ట్రంలో త్వరలోనే అసెంబ్లీ ఉప ఎన్నికలు రానున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వానికి అవే బైబై ఎన్నికలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు దమ్ముంటే తమ పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా? అని సవాల్ విసిరారు. మియాపూర్ నరేన్ గార్డెన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
సోమవారం,
ఆగస్టు 25, 2025

# ముక్కలు చేసి మూసీలో పడేసి.. భర్త కిరాతకం

(మొదటి పేజీ తరువాయి)

నిందితుడిని ఆదివారం అరెస్టు చేసిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఆర్య సమాజ్‌లో కులాంతర వివాహం: మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజారెడ్డి, హతురాలి కుటుంబీకుల కథనం ప్రకారం వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన సామల మహేందర్‌రెడ్డి (27) అదే గ్రామానికి చెందిన స్వాతి అలియాస్ జ్యోతి (21) ప్రేమించుకున్నారు. పెద్దలను ఎదిరించి గతేడాది జనవరిలో కూకట్‌పల్లిలోని ఆర్య సమాజ్‌లో కులాంతర వివాహం చేసుకున్నారు. ఆపై రాజీపడిన కుటుంబీకులు గ్రామంలో మరోసారి వివాహ తంతు నిర్వహించారు. పెళ్లయ్యాక బోడుప్పల్‌కు వచ్చి శ్రీనివాస్ నగర్‌లో కాపురం పెట్టారు. మహేందర్‌రెడ్డి బైక్ ట్యాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా అతని భార్య పంజగుట్టలోని ఓ కాల్ సెంటర్‌లో పనిచేసేది. అయితే నెలపాటు సజావుగా సాగిన వారి కాపురంలో కుటుంబ కలహాలు మొదలయ్యాయి. భార్యపై అనుమానం పెంచుకున్న మహేందర్‌రెడ్డి పదేపదే సూటిపోటి మాటలతో వేధించడంతో స్వాతి ఉద్యోగం మానేసింది. అయినప్పటికీ వేధింపులు ఆపకపోవడంతో గతేడాది ఏప్రిల్ 22న భర్తపై వికారాబాద్ మహిళా ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇరువురికీ కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే గ్రామ పెద్దలు సైతం భార్యాభర్తల మధ్య రాజీ కుదిర్చారు. దీంతో గతేడాది జూన్ నుంచి మళ్లీ ఇరువురూ కలిసి గత నెల వరకు వికారాబాద్‌లోనే ఉన్నారు. దాదాపు 20 రోజుల క్రితం మళ్లీ నగరానికి వచ్చిన ఈ జంట.. శ్రీనివాస్ నగర్‌లోని అదే ఇంట్లో అద్దెకు దిగింది. ప్రస్తుతం ఐదు నెలల గర్భిణి అయిన స్వాతి వైద్య పరీక్షల నిమిత్తం ఈ నెల 27న వికారాబాద్ వెళ్లి ఆపై పుట్టింటికి వెళ్లి ఉంటానని భర్తకు చెప్పింది. దీనికి మహేందర్ అంగీకరించకపోవడంతో ఇరువురి మధ్యా వాగ్వాదం జరిగింది. అప్పటికే ఆమెపై కక్ష పెంచుకున్న మహేందర్‌రెడ్డి ఈ పరిణామంతో భార్యను చంపాలని నిర్ణయించుకున్నాడు. తన పథకాన్ని అమలు చేయడం కోసం బోడుప్పల్‌లోని ఓ హార్డ్‌వేర్ షాపు నుంచి హాక్సా బ్లేడ్ కొని ఇంట్లో దాచాడు.

**గొంతు నులిమి చంపి, ముక్కలు చేసి...**

శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహేందర్‌రెడ్డి.. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో తిరిగి వచ్చి భార్యతో మరోసారి గొడవపడి ఆపై గొంతునులిమి చంపేశాడు. మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచి హాక్సా బ్లేడ్‌తో కాళ్లు, చేతులు, తలను మొండెం నుంచి వేరు చేశాడు. మొండాన్ని ప్లాస్టిక్ కవర్‌లో పెట్టి గదిలోనే దాచి మిగిలిన శరీర భాగాలను మరో కవర్‌తోపాటు బ్యాక్‌ప్యాక్‌లో పెట్టుకున్నాడు. రాత్రి 7 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై బయలుదేరి ప్రతాప్‌సింగారం ప్రాంతంలోని మూసీ వంతెన పైనుంచి వాటిని నదిలో పడేసి ఇంటికి తిరిగి వచ్చాడు. ఆపై తన సోదరికి ఫోన్ చేసి భార్య కనిపించట్లేదని.. ఉప్పల్ ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేస్తానని చెప్పాడు. ఉప్పల్ ఠాణాకు వెళ్లిన మహేందర్‌రెడ్డి తాము ఉంటున్న ప్రాంతంలో ఆ పోలీసుస్టేషన్ పరిధిలోకి రాదని తెలిసి వెనక్కు వచ్చాడు. అదే సమయానికి అతడి సోదరి సమీప బంధువుకు సమాచారం ఇచ్చింది. అప్పటికే కుటుంబ కలహాలు, రాజీలు ఉండటంతో ఆందోళన చెందిన ఆయన.. మహేందర్‌రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నాడు. అయితే అతన్ని లోపలకు రానివ్వని మహేందర్‌రెడ్డి.. మేడిపల్లి ఠాణాకు వెళ్లి మిస్సింగ్ కంప్లయింట్ ఇద్దామంటూ తీసుకువెళ్లాడు.

# మీ అభిప్రాయం ఏంటి?

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంలో కాంగ్రెస్ పార్టీ నియమించిన మంత్రుల కమిటీ కసరత్తు ప్రారంభించింది. ఆదివారం ప్రజాభవన్‌లో కమిటీ సమావేశమై రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి అభిప్రాయం తీసుకుంది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు హాజరయ్యారు. కరీంనగర్ పర్యటనలో ఉన్న మరో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్‌లో కమిటీతో తన అభిప్రాయాన్ని పంచుకోగా, ఇంకో మంత్రి సీతక్క గైర్హాజరయ్యారు. సమావేశంలో భాగంగా కులగణన నుంచి బీసీ బిల్లును రాష్ట్రపతికి పంపేంతవరకు జరిగిన కార్యాచరణ, న్యాయపరంగా ఈ బిల్లు ఆమోదానికి తీసుకోవాల్సిన చర్యలు, రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి ఎన్నికలకు వెళితే.. ఎదురయ్యే అడ్డంకులు తదితర అంశాలపై ఏజీ సుదర్శన్‌రెడ్డితో కమిటీ చర్చించింది. ఆయన అభిప్రాయాలను విన్న కమిటీ సోమవారం కులగణనపై నియమించిన నిపుణుల కమిటీ చైర్మన్ జస్టిస్ సుదర్శన్‌రెడ్డితోపాటు అభిషేక్ మనుసింఘ్వి తదితర ఢిల్లీలోని న్యాయ కోవిదుల అభిప్రాయాలను కూడా తీసుకొని ముందుకెళ్లాలని నిర్ణయించింది. ఈ కమిటీ ఈనెల 26వ తేదీకల్లా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు నివేదిక సమర్పించాల్సి ఉంది. ఈ నివేదిక అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో తన వైఖరిని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించనుంది. ఆ తర్వాత ఈనెల 29న జరిగే కేబినెట్ భేటీలో ప్రభుత్వ నిర్ణయం వెల్లడి కానుంది.

# అర్థవంతమైన చర్చలు లేకుంటే... సభలు జీవచ్ఛవాలే!: అమిత్ షా

న్యూఢిల్లీ: చట్టసభల్లో ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చలు జరగాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆకాంక్షించారు. "సభల్లో అలజడి సృష్టించడం ప్రతిపక్షాలకు పరిపాటిగా మారింది. ఇది మంచి పరిణామం కాదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం పార్లమెంటు, అసెంబ్లీ కార్యకలాపాలను అడ్డుకోవడం సరికాదు" అన్నారు. సభాపతులు తమ పనితీరుతో ఆ పదవి ఔన్నత్యం పెంచాలని పిలుపునిచ్చారు. 'ప్రజా సమస్యలపై చర్చకు నిష్పాక్షిక వేదికగా సభలను తీర్చిదిద్దాల్సిన, వాటిలో పక్షపాతానికి తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిదే. లేదంటే సభలు జీవచ్ఛవాలతో సమానమే" అన్నారు. అఖిల భారత స్పీకర్ల సదస్సును ఆదివారం ఢిల్లీ అసెంబ్లీలో ఆయన ప్రారంభించారు. స్పీకర్లు, శాసన మండళ్ల చైర్మన్లు, డిప్యూటీ చైర్మన్లను ఉద్దేశించి ప్రసంగించారు. సభల్లో అర్థవంతమైన సంవాదాలు జరగకపోతే దేశానికి తీరని నష్టమన్నారు. "చర్చలకు ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగించడం సహించరానిది. విపక్షాలు సంయమనం పా టించాలి. కార్యకలాపా లు సజావుగా సాగేలా సహకరించాలి" అని సూచించారు. నిండుసభలో ద్రౌపదికి జరిగిన అవమానం ఎన్నో విపరిణామాలకు దారితీసిందని అమిత్ షా గుర్తుచేశారు. "సభా గౌరవం దిగజారితే దేశంలో కూడా అలాంటి దుష్పరిణామాలు తప్పవు. స్పీకర్ సారథ్యంలో జరిగే చర్చలతో దేశానికి ఎనలేని మేలు జరుగుతుంది. చట్టసభల భవనాలు జీవం పోసుకుంటాయి. స్పీకర్ అంటే సంరక్షకుడు, సేవకుడు. సమస్యల పరిష్కారానికి మేధోమథనమే ఉత్తమ మార్గం. "ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయి సోదరుడు, స్వాతంత్ర్య యోధుడు విఠల్‌భాయి పటేల్ వందేళ్ల క్రితం సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. మన దేశంలో శాసనసభ చరిత్ర అప్పుడే మొదలైంది. అలాంటి విఠల్‌భాయి చరిత్ర ఇన్నాళ్లూ మరుగున పడింది" అని ఆవేదన వెలిబు చ్చారు.

# సురవరం పేరును శాశ్వతం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సీతక్క, ఎమ్మెల్యే బాలూనాయక్, కాంగ్రెస్ నేతలు చిన్నారెడ్డి, అంజన్‌కుమార్‌యాదవ్‌లతో కలిసి మీడియాతో మాట్లాడారు. సురవరం మృతి తెలంగాణకు తీరని లోటు అని విచారం వ్యక్తంచేశారు. నిరాడంబర జీవితం గడిపిన సుధాకర్‌రెడ్డి ఏనాడూ తన సిద్ధాంతాలను విడిచిపెట్టలేదని కొనియాడారు. దబ్బుర్గుల రామకృష్ణారావు, సూదిని జైపాల్‌రెడ్డి తరహాలోనే సురవరం సుధాకర్‌రెడ్డి కూడా మహబూబ్‌నగర్ జిల్లాకు వన్నె తెచ్చారని అన్నారు. విద్యార్థి దశ నుంచి చివరి శ్వాస వరకు విలువలకు కట్టుబడి జీవించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సురవరం సుధాకర్‌రెడ్డి ఆలోచనలు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు, హరియానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, వినోద్ కుమార్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు సురవరం భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించి చిరస్మరణీయ ముద్ర వేసుకున్న సురవరం సుధాకర్‌రెడ్డి మరణం తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేటీఆర్ అన్నారు. దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని బండారు దత్తాత్రేయ నివాళులర్పించారు. సురవరం సుధాకర్‌రెడ్డికి సీపీఐ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్‌భవన్‌లో సురవరంకు ప్రభుత్వం అధికార లాంఛనాలతో గౌరవ వందనం సమర్పించింది. అనంతరం మధ్యాహ్నం 3.20 గంటలకు ఆయన అంతిమయాత్ర మఖ్దూమ్‌భవన్ నుంచి నారాయణగూడ చౌరస్తా, చిక్కడపల్లి, ముషీరాబాద్ మీదుగా సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ గాంధీ మెడికల్ కాలేజీకి చేరింది. అంతిమయాత్రలో ముందు భాగంలో పోలీసు కవాతు ఉండగా, అనంతరం సీపీఐ వలంటీర్లు ఎర్ర జెండాల కవాతు, ప్రజానాట్య మండలి కళాకారుల విప్లవ తీతాలాపనల మధ్య యాత్ర కొనసాగింది. అనంతరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహాన్ని ఆయన సతీమణి డాక్టర్ బి.వి.విజయలక్ష్మి, కుమారులు కపిల్, నిఖిల్ కలిసి గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఇందిర, ప్రొఫెసర్ రమాదేవి, ప్రొఫెసర్ సుధాకర్‌కు అప్పగించారు. సురవరం భౌతికకాయానికి ఎంబామింగ్ (రసాయనాల పూత) చేసి భద్రపరుస్తామని.. వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం వినియోగిస్తామని చెప్పారు. సురవరం తన కళ్లను ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి దానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు డి.రాజా, కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, చాడ వెంకట రెడ్డి, కూనంనేని సాంబశివరావు, నెల్లికంటి సత్యం, పల్లా వెంకట్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ పెద్దిరాజు రవిచంద్ర, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరూ చట్టపరిధిలో పని చేయాల్సిందే

హైదరాబాద్: సినీ పరిశ్రమలో వ్యక్తులు.. వ్యవస్థలను నియంత్రిస్తామంటే ప్రభుత్వం సహించబోదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అందరూ చట్టపరిధిలో పనిచేయాల్సిందేనని తేల్చిచెప్పారు. తెలుగు సినీ పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో ఉంచడమే తన ధ్యేయమని చెప్పారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో తెలుగు సినీ నిర్మాతలు, దర్శకులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు పర్యవేక్షణ అవసరమని, ఇండస్ట్రీకి ఏం కావాలనే దానిపై ఒక కొత్త పుస్తకం రాసుకుందామని అన్నారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోందని, తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువగా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలని సూచించారు. తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని, ఇలాంటి పరిస్థితుల్లో ఇండస్ట్రీలో వివాదం ఉండకూడదనే కార్మికుల సమ్మె విషయంలో తాను చొరవ చూపించానని తెలిపారు. త్వరలోనే సినీ పరిశ్రమలోని కార్మికులతోనూ మాట్లాడతానన్నారు. అయితే కార్మికుల పట్ల నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలని, ఈ విషయంలో సంస్కరణలు అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. కార్మికులు, నిర్మాతలను తమ ప్రభుత్వం కాపాడుకుంటుందని, వారితోపాటు ప్రభుత్వమూ కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుందని పేర్కొన్నారు. పరిశ్రమకు కొత్తగా వచ్చేవారిలో నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ అంశాల్లో నైపుణ్యాల పెంపు కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. ఇక సినిమా పరిశ్రమ కోసం స్కిల్ యూనివర్సిటీలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

# నేనంటే సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం



సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డితో తనకు ఎంతో కాలంగా రాజకీయ అనుబంధం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటాలు మరువలేనివని కొనియాడారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌లో ఉంచిన సురవరం పార్థివ దేహానికి చంద్రబాబు పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం ఆయనతో తనకున్న జ్ఞాపకాలను అక్కడి నేతలతో పంచుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకోసం సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి పోరాడారని చంద్రబాబు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. "సురవరంతో నాకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. సుధాకర్ రెడ్డి, నేను కలిసి ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాం. నిత్యం ప్రజాహితం కోసం కలిసి పోరాడాం. ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజలకు సేవలందించారు. సుధాకర్ రెడ్డి నన్ను ప్రత్యేకంగా అభిమానించేవారు. నేను చేసే పనుల్ని, కార్యక్రమాల్ని అభినందించి ప్రోత్సహించేవారు. ఆయన సేవల్నీ, పోరాటాలను నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. సుధాకర్ రెడ్డి చనిపోయినా పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారు. సుధాకర్ రెడ్డి మరణం సీపీఐతో పాటు, తెలుగు వారికి తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఎరువుల నిల్వలు, సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం, యూరియాను వ్యవసాయేతర పనులకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను పక్కదారి పట్టిస్తే, వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలను ముమ్మరం చేసి, ఎప్పటికప్పుడు యూరియా నిల్వలను పర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రైవేటు డీలర్లకు కేటాయింపులు తగ్గించి, ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాను గణనీయంగా పెంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.

## పోలవరం ముంచింది జగన్... పూర్తి చేస్తోంది చంద్రబాబు

పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చకు రావాలంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు విసిరిన సవాల్‌పై రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రాజెక్టును పూర్తిగా గాలికొదిలేసిన వైసీపీ నేతలు ఇప్పుడు సవాళ్లు విసరడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టును ముంచింది జగన్ అయితే, దాన్ని పూర్తి చేసే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... జగన్ ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్టును వరదల్లో ముంచి, రివర్స్ టెండరింగ్ అనే పేరుతో డయాఫ్రం వాల్‌ను పూర్తిగా విధ్వంసం చేశారని అనగాని ఆరోపించారు. కేంద్రం కేటాయించిన నిధులను సైతం దుర్వినియోగం చేశారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కనీసం నిర్వాసితులకు ఒక్క రూపాయి అయినా ఖర్చు చేసిందా అని ఆయన ప్రశ్నించారు. మొత్తం పాలనలో 3.40 శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయారని, బడ్జెట్‌లోనూ నిధులు కేటాయించలేదని గుర్తుచేశారు. "పోలవరం నాకు అర్థం కావడం లేదు, ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేను" అని గతంలో అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు.ు26 నెలల పాటు జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి, రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టునైనా సందర్శించి పనులు వేగవంతం చేసే ప్రయత్నం చేశారా అని అనగాని నిలదీశారు. వైసీపీ హయాంలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 33 మంది మరణించారని, గుండ్లకమ్మ, పులిచింతల, ఎర్రకాలువ వంటి అనేక ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయాయని, వీటన్నింటికీ జగన్ ప్రభుత్వ అసమర్థతే కారణమని ఆరోపించారు. దమ్ముంటే ఈ ప్రాజెక్టుల విధ్వంసంపై చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం పనులపై ప్రత్యేక దృష్టి సారించారని అనగాని తెలిపారు. ఇప్పటికే మూడుసార్లు ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో సందర్శించి, నిర్వాసితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారని చెప్పారు. కేంద్రం నుంచి రూ.12,157 కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం సాధించామని, ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న నిర్వాసితుల ఖాతాల్లో రూ.1000 కోట్లు జమ చేశామని వివరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో పోలవరం కోసం రూ.6,705 కోట్లు కేటాయించామన్నారు. ప్రస్తుతానికి పోలవరం పనులు 80 శాతం పూర్తయ్యాయని, ఈ 14 నెలల్లోనే 6 శాతం పనులను విజయవంతంగా పూర్తి చేశామని మంత్రి స్పష్టం చేశారు. రూ.990 కోట్లతో చేపట్టిన నూతన డయాఫ్రం వాల్ నిర్మాణం 500 మీటర్లు పూర్తయిందని, ఎడమ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. చెప్పిన సమయానికి, అంటే 2027 డిసెంబర్ నాటికి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగునీరు అందిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అసలు పోలవరం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని, చర్చకు తాము ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నామని అనగాని సత్యప్రసాద్ పునరుద్ఘాటించారు.



## బై ఎలక్షన్లతో కాంగ్రెస్‌కు బైబై

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపురం రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.2.80 లక్షల కోట్ల అప్పుచేసి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు గడవకముందే రూ.2.20 లక్షల కోట్ల అప్పుచేసి ఒక్క మంచిపని కూడా చేయలేదని విమర్శించారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌ను మహా నగరంగా తీర్చిదిద్దామని చెప్పారు. కరోనా సమయంలో ఏడాదిపాటు ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా ఆదాయం రాకపోయినా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆగకుండా కొనసాగించామని తెలిపారు. ఇప్పుడు 20 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుతో 42 ఫ్లైఓవర్లు, నాలుగు అత్యాధునిక ఆస్పత్రులు, 36 మురుగునీటి శుద్ధి కేంద్రాలు నిర్మించిందని వెల్లడించారు. రేవంత్ ప్రభుత్వం ఒక్క కొత్త వంతెన గానీ మోరీని గానీ నిర్మించిందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన హైడ్రావల్ల హైదరాబాద్‌లో రంగం పూర్తిగా కుప్పకూలిందని కేటీఆర్ విమర్శించారు. హైడ్రా అరాచకాలతో నగరమంతా అతలాకుతలమైందని ఆరోపించారు. దుర్గంచెరువులో కాంగ్రెస్ హయాయిలో సీఎం రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డి అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా? అని సవాల్ చేశారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా.. పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. 20 నెలల్లో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో ఉన్నామో కూడా చెప్పుకోలేకపోతున్నారని, ఒకవేళ బీఆర్ఎస్ పార్టీలో ఉంటే ఈ కార్యక్రమానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

# బోడుప్పల్‌లో అతికిరాతంగా భార్యను చంపిన భర్త

**యాక్సే బ్లేడ్‌తో కోసి శరీర భాగాలు వేరు.**

**బ్లాక్ కవర్లో ప్యాక్ చేసి మూసి నదిలో పడేసిన భర్త మహేందర్ రెడ్డి.**

**నిందితుడని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించం డిసిపి. పద్మజా**







వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 24 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధి బోడుప్పల్ ఈస్ట్ బాలాజీహిల్స్ లో దారుణం చోటు చేసుకుంది.స్వాతిని ముక్కలు ముక్కలుగా చేసి మూసిలో వేసిన భర్త మహేందర్ రెడ్డి, మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వికారాబాద్ కామారెడ్డిగూడ కి చెందిన యాదవ కులానికి చెందిన స్వాతి(22 అలియాస్ జ్యోతి), అదే గ్రామానికి చెందిన సామల మహేందర్ రెడ్డి ని ప్రేమ వివాహం చేసుకుంది.హైదరాబాద్ నగరానికి వచ్చి బోడుప్పల్ లోని బాలాజీహిల్స్ లో 25రోజుల క్రితం వచ్చి అద్దెకు ఉంటున్నారు. మహేందర్ రెడ్డి రాపిడో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. వీరికి ఏడాదిన్నర క్రితం పెళ్లి కాగా, పెళ్లయిన మూడు నాలుగు, నెలల నుండి ఇద్దరి మధ్య గొడవలు స్టార్ట్ అవడం జరిగింది. గతంలో స్వాతి మహేందర్ రెడ్డిలు బాలాజీ హిల్స్ లోని ఇదే ఇంట్లో పది నెలలు ఉండి వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇద్దరి మధ్య ఏం జరిగింది అనేది తెలియదు కానీ, స్వాతి గర్భవతి అని తెలుస్తుంది. స్వాతిని మహేందర్ రెడ్డి దారుణంగా అతికిరాతంగా హత్య చేశాడు.మహేందర్ రెడ్డి బంధువు పోలీసులకు తెలపడంతో వెలుగులోకి వచ్చిన ఘటన... పోలీసుల అదుపులో నిందితుడు మహేందర్ రెడ్డి.

ప్రెస్ మీట్ లో మల్కాజ్గిరి డిసిపి. పద్మజా మాట్లాడుతూ, స్వాతి, మహేందర్ రెడ్డి లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. పెళ్లి అయిన తర్వాత కూడా ఇద్దరి మధ్య నాలుగు సార్లు గొడవలు జరిగాయి. ఒక సంవత్సరం క్రితం కూడా అమ్మాయి స్వాతికి మహేందర్ రెడ్డి ఆపరేషన్ చేయించడం జరిగింది. మళ్లీ గర్భవతి అయిన తర్వాత మెడికల్ చెక్ అప్ తర్వాత మాఇంటికి వెళ్తా అనగానే గొడవ పెట్టి ఆమెను కొట్టడం జరిగింది. నిన్న తెల్లవారు ఉదయం ఆమెకు తెలువకుండా బయటికి వెళ్లి సాయంత్రం నాలుగు గంటలకు ఇంటికి తిరిగి వచ్చాడు. ఆ తర్వాత కూడా ఆమెను కొట్టగా కళ్ళు తిరిగి కోమం లోకి పోయింది. ఇదే అదునుగా భావించి గొంతు నులిమి చంపేశాడు. బోడుప్పల్ లోని ఒక దుకాణంలో యాక్సే బ్లేడ్ కొనుగోలు చేసి బాడీని ఏ పార్ట్ కు ఆ పార్ట్ అన్ని కోసేసి మూడుసార్లు మూసి వద్దకు వెళ్లి మూసి నదిలో శరీర భాగాలు పడేసాడు. ఆ తర్వాత తన భార్య కనబడడం లేదని మహేందర్ రెడ్డి తన చెల్లికి విషయాన్ని చెప్పాడు. మహేందర్ రెడ్డి చెల్లి భర్త నరేందర్ రెడ్డి కి అనుమానం కలిగి మిస్సింగ్ కింద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. గతంలో గొడవలు విషయంలో వికారాబాద్ సొంత గ్రామంలో పోలీస్ కేసు నమోదు అయింది. పెద్దల సమక్షంలో గొడవ రాజి కుదిరింది. ఆపై హైదరాబాదుకు వచ్చారు. గతంలో అమ్మాయి కాల్ సెంటర్లో పనిచేసేదని తరచుగా ఫోన్ మాట్లాడుతుంటే అనుమానం వ్యక్తం చేశాడు. ఘటన జరిగిన స్థలములో పలు ఆధారాలు సేకరించడం జరిగిందని నిందితుడు మహేందర్ రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఈ కేసును చాకచక్యంగా వ్యవహరించి ఎవిడెన్స్ సేకరించినందుకు ఏసిపి. చక్రపాణి, సిఐ. గోవిందరెడ్డిని అభినందించారు.ఈ కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని డిసిపి. పద్మజా తెలిపారు.



## సీపీఐ అగ్ర నాయకులు సురవరంకు వద్దిరాజు రవిచంద్ర ఘన నివాళులు

భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ)అగ్ర నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహంపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం శుక్రవారం రాత్రి మృతి చెందిన విషయం తెలిసిందే.స్వర్గీయ సుధాకర్ రెడ్డి కోరిక మేరకు ఆయన భౌతికకాయాన్ని ఆదివారం గాంధీ వైద్య కళాశాలకు అప్పగించారు.దివంగత సుధాకర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొనేందుకు గాను ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిన ఎంపీ రవిచంద్ర గాంధీ వైద్య కళాశాల వద్ద ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు.స్వర్గీయ సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, సీపీఐ శ్రేణులను ఎంపీ వద్దిరాజు పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.



## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర -విజయలక్ష్మీ పుణ్య దంపతులు తమ కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని,కోడలు అనీల తదితరులతో కలిసి చిన్నారి అంబటి ఆరాధ్య గౌరీని ఆశీర్వదించారు.డాక్టర్ గాయత్రి-రామ్ దంపతుల కుమార్తె ఆరాధ్య గౌరీ బారసాల వేడుక ఆదివారం ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటరులో కుటుంబ సభ్యులు,బంధుమిత్రుల ఆశీస్సుల మధ్య ఘనంగా జరిగింది.డాక్టర్ గాయత్రి ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీల కోడలు అనీలకు స్వయానా చెల్లెలు.ఆరాధ్య గౌరీ బారసాల సందర్భంగా ఆమె తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల హర్షధ్వానాల మధ్య కేక్ కట్ చేశారు.చిన్నారి ఆరాధ్య గౌరీని తాత-నాయనమ్మ రవిచంద్ర-విజయలక్ష్మీ,మేనత్త డాక్టర్ గంగుల గంగాభవాని,అమ్మమ్మ రేవతి పద్మ,పెద్దమ్మ అనీల ,తోట రామ్ పటేల్ తదితరులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు డాక్టర్ గాయత్రి-రామ్ దంపతులకు రవిచంద్ర-విజయలక్ష్మీ, డాక్టర్ గంగాభవానిలు కేక్ తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## రాజీవ్ గృహకల్ప సముదాయంలో ప్రార్థనా మందిరాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**అన్నీ రకాల మౌలిక వసతుల కల్పనతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను అభివృద్ధి పరుస్తాం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్ ఆగస్టు 24( వాయిస్ టుడే): 125 - గాజుల రామారం డివిజన్ రాజీవ్ గృహకల్ప ఇళ్ల సముదాయ వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి రాజీవ్ గృహకల్ప సముదాయంలో ప్రార్థనా మందిరాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే అనేక సౌకర్యాలను కల్పించామని, రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను అభివృద్ధి పరుస్తామని అన్నారు. అనంతరం ప్రార్థనా మందిరాల నిర్మాణానికి అనువైన స్థలాలను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల అసోసియేషన్ సభ్యులు షేక్ సాజిద్, వేణు సాదుల, నాయుడు, ఖయూమ్, రెహమాన్, మోహన్ రెడ్డి, అంజద్, కృష్ణ, మున్నా, షఫీ, ప్రమీల, లక్ష్మి, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



కుత్బుల్లాపూర్ ఆగస్టు 24( వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..

## 132 డివిజన్ రాఘవేంద్ర కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్న చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఆగస్టు 24(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ లో రోడ్లు మరియు కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్ల పై నీరు నిలిచిపోవడం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు బీ.వీ.నారాయణ, బి.సతీష్, ఎ.ఉమాపతి రావు, ఎం.శ్రీనివాస్, ఎం.కోటేశ్వరరావు, కె.కృష్ణారెడ్డి, టి.జి.సాయిలు, మల్లేష్ గౌడ్,కుమార స్వామి,మాధవ రెడ్డి,రవీందర్ రెడ్డి,ఎం.వి.కృష్ణా రావు,బాలరాజు,చక్రి,ఆలే గోపాల్,లవీన్ కుమార్,శంకర్,ప్రకాష్ రావు,సత్యనారాయణ,రాజు,అలె కిసాన్ పాల్గొన్నారు.



## ఆదర్శ్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం 15వ వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 24( వాయిస్ టుడే): 125 - గాజుల రామారం డివిజన్ ఆదర్శ్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం 15వ వార్షికోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి కృపాకటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సూలముల గోపాల్, ప్రధాన కార్యదర్శి టీ.శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి కె . సాగర్ రావు, సభ్యులు కృష్ణ, చారి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, తెలంగాణ సాయి, శేషా చారి, నగేష్, శివ నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ధ్వంసమైన డ్రైనేజీ సిస్టమ్.....

**బస్తీలో ఏరులై పారుతున్న మురుగు నీరు**

నాచారం ఆగస్టు24(వాయిస్ టుడే): తార్నాక మున్సిఫల్ డివిజన్ పరిధిలో జలమండలి పనులు పూర్తిగా స్థంభించాయి. ఎక్కడ చూసినా రోడ్లపై మురుగు నీరు పరుగే దర్శనం ఇస్తుంది. గత వారం రోజుల నుంచి ఈ లాంటి ఆధ్వాన పరిస్థితి ఉన్నా జలమండలి అధికారుల పత్తా లేదని లాలాపేట, శాంతినగర్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా లాలాపేటలోని పలు బస్తీల్లో గత కొన్ని రోజుల నుంచి మ్యాన్హొళ్లు పొంగుతూ మురుగు నీరు ఏరులై పారుతుంది.

లాలాపేట నుంచి శాంతినగర్కు వెళ్లే మార్గంలో మ్యాన్హొల్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ మార్గం గుండా వెళుతన్న వాహనాల రాకపోకలకు సైతం ప్రమాదకరంగా తయారైంది. -శాంతినగర్ రామాలయం రోడ్డులో మ్యాన్ హోల్ పొంగి పొర్లుతూ దాదాపు అర కిలోమీటరు మేరకు మురుగు నీరు పారుతుంది. బస్తీ రోడ్లపై మురుగు నీరంతా ప్రవహిస్తూ అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. -లాలాపేట విజయ డెయిరీ ఫ్లైవోర్ క్రింద డ్రైనేజీ పొంగుతుంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. త్రాగు నీటి కలుషిత సమస్య తలెత్తుతుందన్నారు. 23ఎస్ ఈసీ80-160063) లాలాపేట నుంచి శాంతినగర్ వెళ్లే మార్గంలో ధ్వంసమైన మ్యాన్ హోల్ నుంచి పారుతున్న మురుగు నీరు.





## అవా కేర్ ఫౌండేషన్ మట్టి వినాయకుల పంపిణీ

నాచారం ఆగస్టు24(వాయిస్ టుడే):అవా కేర్ ఫౌండేషన్ తార్నాక స్ట్రీట్ నెంబర్ వన్ లో పర్యావరణ పరిరక్షణ అర్థం డాక్టర్ లక్కరాజు నిర్మల ఆధ్వర్యంలో 200 గణేష్ ప్రతిమలను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ వాక్ ఎయిర్ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ లక్కరాజు నిర్మల నరసింహారావు విద్య రమ లత రమ్య పాల్గొన్నారు.



## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఘనంగా ప్రారంభోత్సవం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 24( వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి మేడ్చల్ పట్టణంలో లిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి లి నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయన్నీ ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , రాష్ట్ర చిఫ్ విప్ %డ% శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి , కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ హన్మంతన్న "మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ శక్తిని మరింత బలోపేతం చేయడంలో ఈ జిల్లా కార్యాలయం కీలకపాత్ర పోషిస్తుంది." "ప్రజలకు, కార్యకర్తలకు సులభంగా అందుబాటులో ఉండే కేంద్రంగా ఇది నిలుస్తుంది." "ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ సమావేశాలు, సమన్వయ కార్యక్రమాలన్నీ ఈ కార్యాలయం ద్వారా నిర్వహించబడతాయి." "జిల్లాలో పార్టీ శక్తి మరింత బలోపేతం అవుతుంది." అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, డీసీసీ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, , ఎన్ ఎస్ యు ఐ ఐ ఎన్ టి యు సి ప్రతినిధులు, మైనారిటీ నాయకులు, మహిళా నాయకులు మరియు తదికార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు.



## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో కరెంట్ షాక్‌తో మృతి చెందిన కుటుంబాల ఎంపీ ఈటెల, కార్పొరేటర్ పరామర్శ

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతపూర్ లో ఇటీవల శ్రీకృష్ణ జన్మాష్టమి ఊరేగింపు వేడుకలలో విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన బాధిత కుటుంబాలను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు కలిసి, శ్రీకాంత్ రెడ్డి కుటుంబాన్ని, సురేష్ యాదవ్ కుటుంబాన్ని, రుద్ర వికాస్ కుటుంబాన్ని, రాజేందర్ రెడ్డి కుటుంబాన్ని, కృష్ణ యాదవ్ కుటుంబాన్ని, కలిసి వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకొని వారిని పరామర్శించి వారికి పూర్తి అండదండగా ఉంటామని తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మొద్దు నిద్ర వీడి వారిని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బండారు వెంకటరావు, రేవు నరసింహ కురుమ, కాపర్తి మోహన్ కృష్ణ, గడ్డం సాయికిరణ్, సర్వ సత్తయ్య యాదవ్, బోసాని పవన్, బాబు యాదవ్, వేముల వెంకటరెడ్డి, పడిగం నాగేష్,ఎల్లా చారి, చింత కింది ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## బేతి సుభాష్ రెడ్డి తండ్రి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన పోతగాని గోపాల్ గౌడ్



నాచారం,ఆగస్టు24(వాయిస్ టుడే):ఉప్పల్ మాజీ శాసనసభ్యులు,బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి తండ్రి కీ.శే. చంద్రారెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి,సీనియర్ నాయకులు రాజిరెడ్డి,మొర నర్సింహా రెడ్డి మరియు ఇతర నాయకులు. బేతి చంద్రారెడ్డికి ఆత్మకు సద్గతి ప్రాప్తించాలని బేతి సుభాష్ రెడ్డి కుటుంబానికి మనోధైర్యాన్ని దేవుడు కల్పించాలని ప్రార్థిస్తున్నట్లు పోతగాని గోపాల్ గౌడ్ తెలిపారు..

## ముదిరాజ్ భవన్ కు మహార్దశ..!

### పూర్తి స్థాయి అభివృద్ధికి ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి హామీ



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ లోని ముదిరాజ్ భవన్ కు మంచి రోజులు రాబోతున్నాయి. ఆధునిక హంగులతో భవనం అందుబాటులోకి రానుంది. ఉప్పల్ ముదిరాజ్ భవన్ ను గతంలో కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ నిధులతో నిర్మించారు. ఆ తర్వాత మిగతా పనులన్నీ కూడా పెండింగ్ లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి,ముదిరాజ్ భవనాన్ని పరిశీలించారు. ముదిరాజ్ భవన్ పూర్తి స్థాయిలో నిర్మాణానికి, ఇతర సౌకర్యాలను కూడా కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్,ఏఈ రాజ్ కుమార్,మహంకాళి కృష్ణ,మామిళ్ళ బాలరాజు,ఈగ బాలయ్య,ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్,ఈగ అంజయ్య,ఈగ శ్రీనివాస్,మహంకాళి రాజు,సల్లా ప్రభాకర్ రెడ్డి,తలారి జహంగీర్, కావలి రాము తదితరులు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నాచారం, ఆగస్టు24(వాయిస్ టుడే):గ్రామీణ ప్రాంత ధూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అర్చక జేఏసీ చైర్మన్ ఉపేంద్ర శర్మ అన్నారు. తెలంగాణ అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం హబ్సిగూడ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఏసీ చైర్మన్ గంగ ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ, "ప్రతి అర్చకుడు స్వతంత్రంగా ఎదగాలన్నారు. అర్చక సంఘాల్లో బీసీ వర్గాల వారికి పెద్దపీట వేశాం అన్నారు. తెలంగాణ అర్చక సమస్యల పరిష్కారానికి అనేక న్యాయ పోరాటాలు చేసి ఫలితాలు సాధించామని గుర్తు చేశారు.. ఆదాయం ఉన్న చోట దేవాదాయ శాఖ ఉంటుందని చామత్కరించారు. ఉమ్మడి రాష్ట్రంలోఅర్చక సమస్యలపై జరిగిన పోరాటాల ఫలితంగానే దూప దీప నైవేద్యం పథకం అమలులోకి వచ్చిందని తెలిపారు. మొదట 3600 ఆలయాలకు ఈ పథకం తీసుకురాగా, వేతనాలను రూ.2,500 నుండి రూ.6,000కు, ఆ తర్వాత రూ.10,000కు పెంచడం తమ ఉద్యమ ఫలితమని గంగు ఉపేంద్ర శర్మ చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోల్లో అర్చకుల సమస్యలను చేర్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు.

అర్చకులకు ఇన్సూరెన్స్ పథకం తీసుకురావాలని, ఈ మేరకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు. బ్రాహ్మణుల ఆత్మగౌరవం కోసం చేసిన పలు పోరాటాలను గుర్తుచేశారు. అర్చక వెల్ఫేర్ ఫండ్ ద్వారా చిన్న అర్చకులకు ప్రయోజనం చేకూర్చామని అన్నారు. 34వ సెక్షన్ ప్రకారం ఆలయాలకు ఆదాయం పెంచే దిశగా అర్చకులు కూడా కృషి చేయాలని, సహేతుకమైన డిమాండ్లతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దూప దీప నైవేద్యం పథకంలో కొందరు డబ్బులు వసూలు చేయడం సరికాదని అన్నారు. భక్తుల మద్దతు పొందడానికి అర్చకులు సత్సంబంధాలు కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో అర్చకుల హక్కులు, సంక్షేమం, ఆలయాల అభివృద్ధిపై పలు కీలక తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ చార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ శర్మ, డిడిఎన్ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పెరంబుదూరి శ్రీకాంత్ స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ పెన్నా మోహన్ శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శటగోపం శ్రీనివాస్ చార్యులు, ఏడబ్ల్యూఎఫ్ సభ్యుడు జక్కాపురం నారాయణ, పూర్వ అధ్యక్షులు శ్రీనివాస్ సుదర్శన్, ముఖ్య సలహాదారు శ్రీకోటి జలందర్ లు పాల్గొన్నారు.



## దివంగత మాగంటి గోపీనాథ్ సంతాప సభ

(వాయిస్ టుడే)24 ఆగస్ట్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహేమాత్ నగర్ డివిజన్ ఎస్పిఆర్ హిల్స్ గ్రౌండ్లోని దివంగత మాగంటి గోపీనాథ్ సంతాప సభ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించారు.. మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత మాగంటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్.. మాజీ హోమ్ మినిస్టర్ మహముద్ అలీ... మహబూబాద్ ఎమ్మెల్సీ రవీంద్ర రావు.. మాజీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి.. కార్పొరేటర్లు రాజ్ కుమార్ పటేల్ దేదీప్య రావు.. సోహెల్ మాజీ కార్పొరేటర్ షఫీ.. టిఆర్ఎస్ నాయకులు. కే నర్సింహారెడ్డి నాగరాజ్.. లియాఖత్ అలీ.. చోటు. ధనుజ మహిళా అధ్యక్షురాలు ..ఇతర టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నాంపల్లి చపాల్ రోడ్‌లో టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల పర్వత్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ స్టాన్లీ గర్ల్స్ హైస్కూల్, చాపల్ రోడ్, నాంపల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క మరియు STUTS ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ టీచర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతిని తెలంగాణ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

**వేదస్ తెలంగాణ అసోసియేషన్....**

**విశ్వబ్రాహ్మణ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం...**



సికింద్రాబాద్: ఆగస్టు 24 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ సిద్ధాంత కర్తగా పేరొందిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలని వేదాస్ తెలంగాణ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం వేదాస్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని విశ్వకర్మ సంఘం లో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి చంద్రకుమార్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేషాచారి లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో 65 మంది ఉత్తమ అధ్యాపకులను గుర్తించి జయశంకర్ జ్ఞాపకార్థం వారికి పురస్కారాలను అందజేశారు. వేదాస్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను గౌరవించుకోవడం తో పాటు ఈ అవార్డు అందుకున్న అధ్యాపకులకు మరింత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచపటంలోనే గొప్ప శక్తిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని పేర్కొన్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో విశ్వబ్రాహ్మణులు మరింత ఎత్తుకు ఎదగాలని ప్రొఫెసర్ జయశంకర్ చూపిన బాటలో నడిచి ఆయన ఆశయ సాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఆగస్టు 6న ఆయన జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి తెలంగాణ జాతిపితకు తగిన గౌరవం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల విశ్వకర్మ ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, వేదాస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సింగాజి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి తూముల నాగ చారి, ప్రధాన కార్యదర్శి వడ్ల నరసింహ చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిలు చారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మిద్దెల తోట పెంపకాన్ని ప్రోత్సహిస్తున్న సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్ సంస్థ

**ఉచితంగా మట్టి గణపతులు సేంద్రియ మొక్కల పంపిణీ**

కంటోన్మెంట్ ఆగస్టు 24 (వాయిస్ టుడే ప్రతినిధి) పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణనాథులను పూజించాలని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ సంస్థ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ నియోజకవర్గం జయలక్ష్మి గార్డెన్ లో ప్రజలకు మట్టి గణనాథులతో పాటు, సేంద్రియ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 1,50,000 మొక్కలతో పాటు, 15 వందల మట్టి గణపతులను పంపిణీ చేసిన సంస్థ నిర్వాహకులు శ్రీనివాస్ రావు, సరోజ లను ఎమ్మెల్యే అభినందించారు. సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... మిద్దెల తోట వ్యవసాయాన్ని చేయడం మూలంగా అనేక లాభాలు చేకూరుతాయని అన్నారు. మట్టి గణనాథులను పూజించడం మూలంగా పర్యావరణాన్ని కలుషితం కాకుండా కాపాడవచ్చని వారు తెలిపారు. సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ సంస్థ మిద్దెల తోట పెంపకాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలలో మరింత అవగాహన కల్పిస్తున్నామని ప్రతి ఒక్కరు తమ సంస్థలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. మిద్దెల తోట ఆవశ్యకత గురించి ఆయన ప్రజలకు తెలియచేశారు. ఇంట్లోనే పండ్లు కూరగాయలు పండించే ఈ ప్రక్రియ ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మరియు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరై గణపతి విగ్రహాలతో పాటు ఆర్గానిక్ మొక్కలను తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో సంస్థ యాజమాన్యంతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన స్వాగతిస్తున్నాం

**టైం స్కేల్ ను వర్తింపజేయాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి....**

**నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం...**



సికింద్రాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేడు ఓయూ కు విచ్చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను స్వాగతిస్తున్నామని నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఓయూ లో గత 25 నుండి 30 సంవత్సరాలుగా అతి తక్కువ జీతాలతో పనిచేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ విభాగాలలో సేవలందిస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు భవిష్యనిధి'టైంస్కేల్' ను వర్తింప జేయాలని ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేసింది. 'టైం స్కేల్' కి సంబందించిన విజ్ఞాపన పత్రం మీ వద్దకు చేరవేస్తే, దానికి ప్రతి బదులు మా సంఘానికి చేరింది, కానీ మీ ఆజ్ఞాపనలు సైతం అమలుకు నోచుకోవడం లేదన్నారు. నేడు మీ రాక సందర్భంగా నైనా మాకు టైంస్కేల్ కల్పించి న్యాయం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. మినిమం 'టైం స్కేల్' కి సంబందించిన విజ్ఞప్తిని అమలు చేసే విదంగా సంబంధిత అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులకు అజ్ఞాపించవలసిందిగా ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఓయూ తో పాటు తెలంగాణా రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎంతో ఆశతో ఎదురు చూస్తోందన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
## మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ
## అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు



కూకట్ పల్లి, ఆగస్టు 24(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్ శేర్లింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్నే కాకుండా హైదరాబాద్ మహానగరాన్ని ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామని శేరిలింగంపల్లి లోనే రూ. వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హైడ్రా పేరుతో నిరుపేదలను రోడ్డు మీద పడేయడం తప్పా చేసింది ఏమీ లేదని.. ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం మానవీయకోణంలో ఉంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత కోణంలో కొనసాగుతుందని... ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత తెచ్చుకుందని.. ఇప్పటికీ ప్రజలు కేసీఆర్ పాలనే కోరుకుంటున్నారని, లేనిపోని హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు.. రాబోయే రోజుల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయంతో మళ్ళీ అధికారంలోకి రాబోతుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఆయుర్వేదంలో పాతుకుపోయిన భారత దేశంలోని కాలాతీత వైద్యం పద్ధతులను అనుసరిస్తాయి

### టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి, ఆగస్టు 24(వాయిస్ టుడే) నగరంలోని ఎస్. ఆర్ నగర్ లోని "మర్మకేష్మ హాస్పిటల్" ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం హాస్పిటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురాతన వైద్యానికి పుట్టినిల్లు భారత దేశమని, 1939 నుంచే చెన్నై, బెంగుళూరు, కేరళలో ఉందని మరియు హైదరాబాద్ లో ప్రారంభించారని అన్నారు. ధన్వంతరి అందించిన పురాతన సాంప్రదాయ పద్ధతులు ద్వారా వైద్యం అందిస్తున్నారని, అసాధారణమైన వైద్యం వారసత్వాన్ని తీసుకువస్తుందని, ఇది 87 సంవత్సరాల సాంప్రదాయ మర్మ-ఆధారిత చికిత్సపై నిర్మించబడిందని, మూడు తరాల అంకితభావంతో కూడిన వైద్యుల ద్వారా అందించబడిన ఈ క్లినిక్, మర్మ చికిత్స పురాతన శాస్త్రాన్ని ఆధునిక వెల్నెస్ అంతర్దృష్టులతో మిళితం చేసి సమతుల్యత, తేజస్సు మరియు సామరస్యాన్ని పునరుద్ధరించిందన్నారు. రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, లోతుగా స్థిరపడిన ఉద్రిక్తతను విడుదల చేయడానికి మరియు శరీరం యొక్క సహజ వైద్యం శక్తులను సక్రియం చేయడానికి కీలక శక్తి బిందువులను (మర్మాస్) ప్రేరేపించడంపై దృష్టి సారించి, ఈ అభయారణ్యం ప్రామాణికమైన, నాన్-ఇన్వాసివ్ మరియు పరివర్తన సంరక్షణ కోరుకునే వారికి ప్రశాంతమైన స్వర్గధామాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎండి. ఆయుష్ టీవీ హరికృష్ణ, ఎండి. సుంబిజ్ సోలుషన్స్ అనంత్, హిందూ జాక్ అధ్యక్షులు కట్టెగుమ్ముల రవీందర్ రెడ్డి, హెడ్ భక్తి వన్ ఛానెల్ జగన్మోహన్ , సీఈఓ టెక్నాలజీస్ కొటిన్స్, సీఈఓ బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్ తిరుమల రమేష్ బాబు మదమంచి, ఎండి. లక్ష్మీపతి ప్రొడక్షన్స్ టి. లక్ష్మీపతి, అన్సెఎంట్ ఇండియన్ టెక్నాలజీ ఎంఆర్. మదన్ గుప్త, మ్యూజిక్ ప్రొడ్యూసర్ సర్వేశ్వర్ రావు మంద, అనేస్తేషియా, ఇంటెన్సివ్ కేర్ మెడిసిన్ డా. వేంకటశివరాం బోగిరి, డైరెక్టర్ గ్రీన్ ఓఆర్గటెక్ ఇండియా లిమిటెడ్ సాయి దర్శన్ మందమంచి, వైసీపీ ఎస్ ఆర్ నగర్ రాఘవేందర్ రావు, హాస్పిటల్ యాజమాన్యం, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



శేరిలింగంపల్లి ,ఆగస్టు 24(వాయిస్ టుడే): హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ మేరకు ఆదివారం హెూప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద వినాయకుల పంపిణీ కొండ విజయ్ ప్రారంభించారు. మట్టి విగ్రహాలను బుధవారం ఉదయం వరకు అందచేయనున్నట్లు తెలిపారు. విగ్రహాలతో పాటు వ్రత కల్పం పుస్తకాలను అందచేయనున్నట్లు కొండ విజయ్ తెలిపారు.



## సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ పేద విద్యార్థులకు సాయం చేయాలన్నదే సంకల్పం....

శేరిలింగంపల్లి, ఆగస్టు 24 (వాయిస్ టుడే): నేటి సమాజంలో ఏ ఉద్యోగం చేసిన తన కుటుంబం బాగుండాలి డబ్బు సంపాదన చేయాలి అనే ఆకాంక్ష రోజుకు పెరిగిపోతుంది. కానీ కొంత సంపాదన లో పేద విద్యార్థులకు సేవ చేయాలి అన్నదే గంద్ర శ్రావణి సంకల్పం. ఈ తరుణంలో ఓ ప్రైవేట్ సాఫ్ట్వేర్ సంస్థలో పనిచేస్తున్న బీహెచ్ఈఎల్ టౌన్షిప్ కు చెందిన గంద్ర శ్రావణి నిరంతరం సాఫ్ట్వేర్ ఉద్యోగంలో ఎంత బిజీగా ఉన్నా కొంత సమయాన్ని ప్రభుత్వ బడులను చదివి విద్యార్థులకు చేయూత అందించేందుకు తన విలువైన సమయాన్ని కేటాయించి సేవా కార్యక్రమాలు చేస్తున్నది.గంద్ర శ్రావణి తన స్నేహితులతో కలిసి బీహెచ్ఈఎల్ పరిధిలోగల పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నది.అదేవిధంగా చదువుపై విలువలను వ్యక్తిగత విషయాలను ప్రోత్సహిస్తూ తనదైన శైలిలో సహాయ సహకారాలు అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది తమ తల్లిదండ్రులు కరీంనగర్ నుండి వచ్చినప్పటికీ కష్టం యొక్క విలువలు తెలుసుకొని పేద విద్యార్థుల చదువుల కోసం వారికి తోడుగా ఉండాలని ఏకైక లక్ష్యంతో తనకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతుంది.. గంద్ర శ్రావణి చేస్తున్న కార్యక్రమాల పట్ల ప్రభుత్వ పాఠశాలల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

## కేబుల్ కటింగ్‌ను నిలిపివేయాలని ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర కేబుల్ టీవీ ఇంటర్నెట్ కనెక్షన్ అసోసియేషన్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్



వాయిస్ టుడే:హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కి తెలంగాణ రాష్ట్రమంతా జరుగుతున్న కేబుల్ కటింగ్స్ వ్యవహారాలు వివరాలు తెలిపిన తెలంగాణ కేబుల్ టీవీ ఇంటర్నెట్ టెలికం సర్వీసెస్ ప్రొవైడర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడుమిద్దెల జితేందర్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమందికి ఇంటర్నెట్ సేవలతో పాటు కేబుల్ టీవీ అందిస్తూ సుమారు ఐదు లక్షల మంది జీవన భృతి పొందుతున్నారని వెంటనే కేబుల్ కటింగ్ ను నిలిపివేయాలని ముఖ్యమంత్రిని కలిసి కోరినట్లు తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ ఇంటర్నెట్ కనెక్షన్ అసోసియేషన్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సమస్యలను వివరించినట్లు తెలిపారు కేబుల్లో అన్నిటిని పునరుద్ధరిస్తామని విద్యుత్తు లైనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తామని తెలిపినట్లు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా నిత్యం వాడుకునే నెట్టు కేబుల్ టీవీ లేకపోవడం వల్ల లక్షలదిమంది ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు వెంటనే కేబుల్ లను కట్ చేసే విధానాన్ని నిలిపివేయాలని ఆయన కోరారు జిఎస్టి తో పాటు విద్యుత్తు స్తంభాల వినియోగానికి రుసుము చెల్లిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వాలకు ఎప్పుడు అన్యాయం చేయలేదన్నారు కేబుల్ టీవీ లపై సుమారు 5 లక్షల మంది జీవనోభృతి పొందడంతో పాటు సుమారు నాలుగు కోట్ల మందికి వినోదం అందించడంతోపాటు ఇంటర్నెట్ కనెక్షన్లను ఇస్తున్నట్లు తెలిపారు



## కేంద్రం ఆపరేషన్ కగార్ హత్య కాండను వెంటనే నిలిపివేయాలి

### తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు

సికింద్రాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆపరేషన్ కగార్ పేరిట మారణకాండను కొనసాగిస్తూ ఆదివాసి ప్రజల జీవించే హక్కును కాలరాస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్ చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని రాష్ట్ర కార్యాలయంలో ఆదివాసి హక్కులు, కార్పొరేటీకరణ, కగార్ హత్యాకాండ.. కాల్పుల విరమణ అంశంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడుతూ మధ్య భారత దేశంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం కోసం దండకారణ్యం లోని ఆదివాసులను ఆదివాసుల పక్షాన పోరాడుతున్న మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరిట అంతమొందించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మనిషి జీవించే హక్కు ఉందని కేంద్ర ప్రభుత్వం ఆదివాసి ప్రజల జీవించే హక్కును రక్షణ చట్టాలను తుంగలో తొక్కుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీల మీద హత్యాకాండ కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కూతాడి రవికుమార్, వనం రమేష్, మొగులయ్య, యాదగిరి, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.



## అసైన్డ్ భూములకు పట్టా హెూదా కల్పిస్తే కోటి మంది ప్రజలకు మేలు చేసినవారవుతారు

### పి ఓ టి చట్టం రద్దు చేయాలి ....

### తెలంగాణ అసైడ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య....

సికింద్రాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో అసైన్డ్ భూములకు పట్టా హెూదా కల్పిస్తే కోటి మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుందనీ, అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమాన హక్కులు కల్పించాలని తెలంగాణ అసైన్డ్ ల్యాండ్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 20 లక్షల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములు ఉన్నాయనీ,

దాదాపు 16 లక్షల 50 వేల లబ్ధిదారుల కుటుంబాలు ఈ భూములపై ఆధారపడి ఉన్నారన్నారు. ఇతర రాష్ట్రాలలో అసైన్డ్ భూములకు చట్ట బద్రత కల్పించి, హక్కులను కల్పించారని తెలంగాణ రాష్ట్రంలో అసైన్డ్ భూములకు యజమానులకు హక్కులు కల్పించాలని ప్రభుత్వాధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. పేద ప్రజలకు అసైన్డ్ భూములకు భద్రత కల్పిస్తామంటూ 1977లో అసైన్డ్ భూముల చట్టం చేశారని అసైన్డ్ భూములు అమ్మరాదు, కొనరాదు, లీజుకు ఇవ్వరాదు, పేరు మార్పిడి చేయరాదు, ఎలాంటి కట్టడాలు నిర్మాణాలు చేయరాదు అని నిబంధనలు పెట్టారన్నారు.1977 యాక్ట్ చట్టం వలన అసైన్డ్ భూముల పట్టా పొందిన ఓనర్స్ అసైన్డ్ భూమి మీద హక్కులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూములను యజమానులకు పట్టా భూములతో సమానంగా హక్కులు కల్పించి పి ఓ టి చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బింగి రాములు, బీసీ వికాస సమితి అధ్యక్షులు నర్సింగ్ రావు, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు జగన్, గ్యార గోవర్ధన్, ఎమ్మార్పీఎస్ నాయకులు సిహెచ్ దేవానందం, సాల్మన్ రాజ్, నాయకులు నరేందర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు..




## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి....

### ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలి.....

### పి ఆర్ టి యు అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి...

సికింద్రాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే ప్రతినిది): కేంద్ర ప్రభుత్వం 2003లో తీసుకువచ్చిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పి ఆర్ టి యు అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద సిపిఎస్ రద్దు కోరుతూ వివరణ దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు హర్షవర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడారు. 2003లో అప్పటి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన సిపిఎస్ విధానం వల్ల తమ జీవితాలలో ఎక్కువ కాలం ప్రభుత్వ ఉద్యోగం చేసిన ఉద్యోగికి పెన్షన్ రాకుండా ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. 2014 జూన్ న 2 కొత్త రాష్ట్రం ఏర్పడినప్పటికీ పాత పెన్షన్ విధానంలోకి వెళ్లి ఆప్షన్ ఉన్నప్పటికీ గత ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకువచ్చిన 28 జీవో సిపిఎస్ విధానం అమల్లోకి తెచ్చారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారని దేశంలోని హిమాచల్ ప్రదేశ్, హర్యానా లాంటి రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి నిలబెట్టుకుందనీ, తెలంగాణ రాష్ట్రంలో కూడా నిలబెట్టుకోవాలన్నారు. గతంలో 1980 కి పూర్వం కూడా ఇలాంటి పరిస్థితి ఉంటే 189 ఉపాధ్యాయులు ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు దేశవ్యాప్తంగా 72 రోజులు నిరావాదిక సమ్మె జరిపితే అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ జలించి 88 జీవో తీసుకువచ్చి పెన్షన్ విధానం తెచ్చారన్నారు. వెంటనే సిపిఎస్ ని రద్దుచేసి న్యాయం చేయాలని కోరారు. ఈ దీక్షలో రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర రావు, జనరల్ సెక్రెటరీ బనాల రత్నాకర్ రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్

కూకట్ పల్లిబీ ఆగస్టు 24(వాయిస్ టుడే) మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతనంగా నిర్మించిన కార్యాలయ%శీ% ఆదివారం మేడ్చల్లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ చేతుల మీదుగా ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ వారికి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. కూకట్ పల్లి నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా ఈ కార్యక్రమానికి ర్యాలీగా తరలి వెళ్లారు.



# వరంగల్‌లో కగారకు వ్యతిరేకంగా జరిగే సదస్సును కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



సూర్యాపేట: వరంగల్‌లో ఆదివాసీల హక్కుల వేదిక, ప్రజా సంఘాల వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సదస్సుని నిర్వహించ తలపెట్టిన సభను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు రద్దు చేయడం అప్రజా స్వామీకమని ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్. భద్రయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మా %శీ%డారి డేవిడ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో వరంగల్ లో జరిగే సభకు అనుమతులు రద్దు చేయడానికి వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతదేశంలో జరుగుతున్న హింస దౌర్జన్యాలు ఎన్కౌంటర్లు నిలుపుదల చేయాలని శాంతియుత వాతావరణాన్ని కల్పించాలని భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన హక్కుల్ని కాపాడాలని నక్సలైట్ తో శాంతి చర్చలు జరిపి హింసను నివారించాలని తదితర డిమాండ్లతో రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యతంగా జరిగే హాల్ సదస్సును కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల ద్వారా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.కాంగ్రెస్ తన వర్గ స్వభావాన్ని బట్టబయలు చేసుకుంటుంది అధికారంలో ఉంటే ఒక తీరు అధికారంలో లేకపోతే మరొక తీరుగా తన పాలన ఉందన్నారు. పైకి మాత్రం ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకిస్తున్నట్టు నటిస్తూ తమ పార్టీ అధికారంలో ఉన్న దగ్గర వేరే రకంగా వ్యవహరిస్తూ రెండు నాలుకల ధోరణి అనుసరిస్తూ ప్రజలను మోసం చేస్తుంది తెలంగాణ రాష్ట్ర లో అధికారంలోకి వస్తే బూటకపు ఎన్కౌంటర్ ఉండవని ఎన్నికల ముందు చెప్పారు 21 నెలల కాంగ్రెస్ పాలనలో ఎక్కడ అటువంటి ఆనవాళ్లు కనిపించట్లేదు ఇప్పటికే తెలంగాణ రాష్ట్రాన్ని నిర్బంధ శిబిరం గా మార్చేందుకు తీవ్ర ప్రయత్నం జరుగుతున్నాయి ఎన్కౌంటర్లు కూడా యదేచ్ఛగా జరిగిపోతున్నాయి ఇప్పటికైనా కాంగ్రెస్ కపట నీతిని మానుకోవాలి, నిన్నటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా పౌర హక్కుల సంఘాల నాయకులని వివిధ సంఘాలకు చెందిన నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించింది తక్షణమే వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని ఖండిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆప్రజాస్వామిక చర్యలను రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకుడు నారబోయిన వెంకట యాదవ్, నల్లెడ మాధవరెడ్డి, రేపాక లింగయ్య, బుద్ధ సత్యనారాయణ, చామకూరి నరసయ్య, గంట నాగయ్య, పిడమర్తి భరత్, దేశోజు మధు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్‌కు మంద కృష్ణ మాదిగ రాక

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండల కేంద్రంలో మహాజన్ సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు దమాల గంగారాం మాట్లాడుతు పెన్షన్ దారులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్ పెంచుతానని పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల గడుస్తున్న ఇచ్చిన హామీ పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన ను విజయవంతం చేయడంలో భాగంగా సెప్టెంబర్ 1న రాయికల్ మండలం కేంద్రంలో వికలాంగుల మహా గర్జన సన్నాహ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఇట్టి సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు వృద్ధులు వికలాంగులు పెన్షన్ దారులు. పె అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్, జిల్లా కార్యదర్శి మీసాల సాయిలు. సీనియర్ నాయకులు పాలెపు బాలరాజు, రాయికల్ మండల దివ్యంగుల అధ్యక్షులు సామల్ల ప్రసాద్, ఉపాధ్యక్షులు పసుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి చెంగలి మహేష్ సభ్యులు పల్లికొండ సుధాకర్, లొకిని గంగారాం,తిరుపతి,రాజేందర్, రాజు, పద్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు అంత గుంతలు,బొందలు రాకపోకలు ఎలా

### కల్లు మండవ నుండి శివాలయం వరకు ఇదే పరిస్థితి

రాయికల్ ( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని ఒకటవ వార్డులో కల్లు మండవ నుండి శివాలయం గుడి వరకు దాదాపు రెండు కిలో మీటర్ల కు పైగా విస్తారించి ఉన్న మట్టి రోడ్డు పూర్తిగా గుంతలు బొందలు ఏర్పడ్డాయి దాంతో నిత్యం వెలది మంది వాహన చోదకులు ఇట్టి రోడ్డు వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు వర్షాకాలం కావడంతో వాటిలో నీరు నిండి డెంగ్యూ లార్వా తయారు అయ్యి దాంతో చుట్టూ పక్కల ప్రజలు విష జర్వాలు పలు అవుతున్నారు మరియు వాహన చోదకుల వాహనాలు స్కిడ్ అయి గాయాల పలు అయినా సంఘటనలు అనేకం ఉన్నాయి ,పాదచారులకు నడవడం కూడ మరింత కష్టంగా మారింది సదురు పురపాలక సంఘం అధికారులకు స్పందించి తక్షణ రోడ్డు మరమ్మత్తు చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు



## రాయికల్ మండల పద్మశాలి నూతన కార్యవర్గం

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండల పద్మశాలి నూతన అధ్యక్షులుగా గాజంగి అశోక్ , ఉపాధ్యక్షులుగా భోగ రాజశేఖర్ ప్రధాన కార్యదర్శిగా పారిపెల్లి నారాయణ కోశాధికారిగా ఎనుగందుల గణేష్ ప్రచార కార్యదర్శిగా శ్రీపతి లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఇట్టి కార్యక్రమంలో మండల పద్మశాలి తాజా మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జక్కుల చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు తుమ్మ రాజేశం సేవా సంఘ అధ్యక్షులు భోగ రాజేశం మరియు కార్యవర్గ సభ్యులు యువజన సంఘం అధ్యక్షులు సామల సతీష్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## సీఎం పర్యటనను విజయవంతం చేయండి

### కొబ్బరికాయ కొట్టి సభ వేదిక పనులు ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 24: భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామంలో ఈనెల 30న సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు అనంతరం పాల్గొనబోయే బహిరంగ సభ స్థలాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పరిశీలించారు. సభ వేదిక ఏర్పాట్లను ఆళ్ల మురళి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేకే శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు

హుజూర్ నగర్ ఆగస్టు 24 (వాయిస్ టుడే ప్రతినిధి) : బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈ నెల 25న ఇందిరాపార్కు వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని హుజూర్ నగర్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని బీసీ భవన్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినవన్నీ అమలు చేయాలి అని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలని, బీసీలు అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే భావిస్తున్నారని. బీసీలు రాజకీయంగా 14% దాట లేదని, ఉద్యోగ పరంగా 12% దాట లేదని,60 శాతం ఉన్న బీసీలకు 79 సంవత్సరాలుగా అన్యాయమే జరుగుతుంది అని అన్నారు. బీసీ బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి అని. మూడు నెలలు గడిచి పోయిన. ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు అని. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది అని ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25వ తేదీన కృష్ణన్న చేపట్టే సత్యాగ్రహ బీసీలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి రావూరి ఇందిరమ్మ, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, హుజూర్నగర్ మండల ప్రధాన కార్యదర్శి యరగా ని గురుస్వామి గౌడ్, మర్రిగూడెం గ్రామ అధ్యక్షుడు కడియాల అశోక్, లక్కవరం గ్రామ అధ్యక్షులు ఓరుగంటి మధు, గోపాలపురం యూత్ అధ్యక్షుడు చీకూరి అశోక్ గౌడ్ వార్డు అధ్యక్షులు కర్నే కృష్ణ, వట్టికూటిశ్రీనివాస్ గౌడ్, గంజి శివ, కొట్టు శేఖర్, కొత్తూరి బ్రహ్మాచారి ,శెట్టి శ్రీనివాస్, వేముల అఖిల్, నిమ్మరగొటి శివ, గొట్టే ఆంజనేయులు, మేకల సైదయ్య, పిల్లి శివ, ఆవుల వెంకటేశ్వర్ గౌడ్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటేశ్వర్లు వార్డు మహిళా అధ్యక్షులు ముత్యం నాగమణి, కంబాల సీతమ్మ, సరస్వతి, కే సీతమ్మ ,కంచర్లకుంట్ల లలిత, సురభి వాణి తదితరులు పాల్గొన్నారు



## ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

హైదరాబాద్, ఆగస్టు 24: వినాయక చవితి వేడుకల సందర్భంగా మండపాల నిర్వహాకులు ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఈస్ట్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్ సూచించారు. యంగ్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాచిగూడ చెప్పల్ బజార్ లో ఏర్పాటు చేయనున్న గణేష్ మండప నిర్వహకులు ఎం. సాయిబాబా కు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు ఏర్పాట్ల కోసం గ్లాజ్లు, విద్యుత్ టేపులు, టెస్టర్లను ఆయన అందజేశారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా భక్తాభావంతో జరుపుకోవాలని ఆయన కోరారు. వినాయక మండపాల నిర్వహాకులకు పోలీసులతో పాటు సెంట్రల్ పీస్ కమిటీ అండగా ఉంటుందని, ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేస్తూ సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు.



## మానవత్వాన్ని చాటుకున్న కిరణ్

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : లక్ష్మీదేవిపల్లి మండలం హమాలి కాలనీ లో మెయిన్ రోడ్డుపై భారీగా గుంతలు ఏర్పడి ప్రమాదాలు చోటు చేసుకునే పరిస్థితుల్లో ఉండటంతో చాతకొండ నివాసి రావు కిరణ్ తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఆదివారం స్థానిక 6 వ బెటాలియన్ కమాండర్ శివ ప్రసాద్ రెడ్డి చొరవతో వాహనదారులు ఇబ్బందులకు గురి అతున్నారని బెటాలియన్ ప్రాంతంలో గల మట్టిని హమాలి కాలనీ లో గల మెయిన్ రోడ్డు పై ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చేందుకు అందించారు. రోడ్డుపై గల గుంతలను సమానంగా చదును చేసి తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలి కాలనీ సెంటర్ పరిధిలో మెయిన్ రోడ్డు భారీగా గుంతలు ఏర్పడ్డాయని వర్షాకాలంలో గుంతలు వాహనదారులకు అర్థం కాకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని కోరారు.

## రైతుల అవసరాల మేరకు యూరియా :కలెక్టర్



సూర్యాపేట ,ఆగస్టు 24(వాయిస్ టుడే ప్రతినిధి): జిల్లాలో నిన్నటి (23.8.2025) వరకు 1600 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉండేదని, ఆదివారం జిల్లాకు మరో 1000 మెట్రిక్ టన్నుల యూరియా క్రిభ్కో వాగన్ ద్వార వచ్చిందని, దీనితో మొత్తం జిల్లాలో 2600 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులొ వుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం వచ్చిన యూరియాను పి.ఏ.సి. ఎస్ లు , ప్రైవేట్ డీలర్లకు సరఫరా చెయ్యడం జరిగిందని,దీనికితోడు జిల్లాలో 5600 లీటర్ల నానో యూరియా ను అన్ని సోసైటీలు ప్రైవట్ డీలర్ల వద్ద అందుబాటులొ ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడుకోవచ్చని, నానో యూరియా వాడడం వలన భూసారం తగ్గకుండా నత్రజనిని పైరుకు అందించవచ్చని వెల్లడించారు. రానున్న రోజులల్లో ఇఫ్కో, ఆర్సీఎఫ్ వ్యాగన్ల ద్వారా యూరియా రానుందని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో వర్షాలు పడుతున్నందున వర్షపు నీరులో నైట్రోజన్ శాతం ఎక్కువగ ఉండడం వలన రైతులు ఎకరానికి కొంత మోతాదులో యూరియా లభిస్తుందని, రానున్న 10 రోజులలో యూరియా వినియోగం తగ్గించుకోవచ్చని తేలీపారు. ఇప్పటివరకు ఈ సీజన్లో జిల్లాలో రైతులకు 30000 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చెయ్యడం జరిగిందని, రానున్న రోజులలో యూరియా అందుబాటులో ఉంచడానికి అన్ని ఏర్పాట్లు చెయ్యడం జరుగుతున్నదని, అందువల్ల రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు.



## బీజేపీ ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్

రామకృష్ణాపూర్ ఆగస్టు 24 (వాయిస్ టుడే): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమ్మ గార్డెన్ 9వార్డ్ బూత్ నెంబర్ 1 లో పట్టణ బీజేపీ నాయకులు శనివారం బీజేపీ మహాజన్ సంపర్క్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ 9240015366 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇస్తూ రానున్న లోకల్ బాడీ ఎలక్షన్ లో నరేంద్ర మోడీ కి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ ధన్ సింగ్, ప్రధాన కార్యదర్శి కళాధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గడ్డం రాజేశ్వర్ ,సీనియర్ నాయకులు బంగారి వేణుగోపాల్ , బత్తుల రవీందర్ వేముల అశోక్, కట్ట ఈశ్వర చారి, సంతోష్ రామ్, ఓర గంటి సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.